సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 28 ఏప్రిల్ 2024 పేజీలు 12

# మోడీ ఛరిష్మా పనిచేసేనా..?

- రామాలయ నిర్మాణం కలిసి వచ్చేనా
- సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డికి ఎదురు గాలే
- ఐదేళ్లుగా కార్యకర్తలకు దూరం
- గుర్రుగా పార్టీ సీనియర్ నాయకులు
- కలిసి తిరుగుతున్నా..గెలుపు కోసం కృషి చేసేనా
- బీజేపీ గెలుపుపై నేతల అనుమానం



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః తెలంగాణలో అత్యధిక సీట్లను గెలుచుకునేలా బీజేపీ అధిష్టానం యోచిస్తోంది. మోడీ ఛరిష్మా, రామాలయ మందిర నిర్మాణం తమ పార్టీకి కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది. కానీ అందుకు భిన్నంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పరిస్థితులు కనిపిస్తున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్నారు. అయితే గత 5 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, ముఖ్యంగా సీనియర్ పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా దూరం పెట్టారనే విమర్శలు ఉన్నాయి. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి బీజేపీ మిగతా 2లో

## సాయన్నలాగే సేవచేస్తా.. ఆదరించండి!!

- 150వ డివిజన్‌లో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం
- పాల్గొన్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత
- ప్రచారానికి అపూర్వ స్పందన
- సాయన్నలా సేవ చేస్తానంటూ అందరినీ ఆకట్టుకున్న నివేదిత



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150వ డివిజన్ లో బీఆర్ఎస్ ప్రచారం విజయయాత్రను తలపించింది. మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరితో కలిసి కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ప్రచారం చేశారు. మోండా, రేతిఫైల్, బ్లూసీ హోటల్ పరిసర బస్తీలు, కాలనీల్లో తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అందరినీ పేరుపేరునా పలకరిస్తూ దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఓటర్లంతా మిగతా 3లో

## కౌంటింగ్ కేంద్రాలకు మూడంచెల పటిష్ఠ పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలి

**పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఏర్పాటు చేసిన డి.ఆర్.సి. సెంటర్లలో మూడంచెల పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని సాధారణ పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య అధికారులను సూచించారు. శనివారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనకు సంబంధించిన యాకుత్‌పురా,చార్మినార్,బహద్దూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలను నాంపల్లి ఎగ్జిబిషన్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల,సరోజినీనాయుడు వనీత మహా విద్యాలయ,బండ్లగూడలోని ఆరోరా లీగల్ సైన్సెస్ అకాడమీలో ఏర్పాటు చేసిన డి.ఆర్.సి. కేంద్రాల్లో ఏర్పాట్లను హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టితోకల్సి ఆమె పరిశీలించారు. డి.ఆర్.సి. కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను,రిజిస్టర్లను,పోలీస్ లాగ్ బుక్‌లను ఆమె పూర్తిగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలకు మూడంచెల పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు

**ఈటల రాజేందర్, మల్లారెడ్డి మధ్య చీకటి ఒప్పందం : మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి**



కొంపల్లి మేజర్ న్యూస్ : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయా లు చేస్తున్నాయని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్, జగద్గిరిగుట్ట, దుందిగల్ లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు భవ్యస్ అపార్ట్మెంట్ నుంచి సప్తపది ఫంక్షన్ హాల్ వరకు కాంగ్రెస్ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ను మిగతా 2లో

# మోడీ ఛరిష్మా పనిచేసేనా..?

**మొదటి పేజి తరువాయి :**అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి సి.కృష్ణాయాద్ గెలుపు పై నిర్లక్ష్యం వహించారని ఆ పార్టీలో గుసగుసలు వినిపించాయి. కిషన్ రెడ్డి ఇక్కడి నుండి రెండోసారి పోటీ చేస్తున్నారు. అయితే మొదటి సారి 2019లో ఇదే నియోజకవర్గంలో నుంచి కిషన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి గత ఐదేళ్లుగా ఢిల్లీకి పరిమితమై నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. అదేవిధంగా పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై ఆయన శ్రద్ధ చూపలేదనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే పార్టీ క్యాదర్ తీసుకెళ్లిన పనులపై ఆయన సహకరించ లేదని, వారి యోగక్షేమాలను పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో ఈసారి ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ఎంత మేరకు పనిచేస్తుందో. ప్రజల మద్దతు ఎంతవరకు ఉంటుందోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తన పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు సెగ్మెట్లలో పోటీ చేసిన బిజెపి అభ్యర్థులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గెలిపించుకోలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒకటి రెండు సార్లు తన పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన కిషన్ రెడ్డి. పూర్తిస్థాయిలో అభ్యర్థుల గెలుపుకు కృషి చేయలేదనే విమర్శలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గమైన అంబర్ పేటలో 49,879 ఓట్లు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ సొంత నియోజకవర్గమైన ముషీరాబాద్ లో 35,423 ఓట్లు భారతీయ జనతా పార్టీకి వచ్చాయి. అలాగే సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపికి 30,730, ఖైరతాబాద్ లో 38,094, నాంపల్లిలో 11,216, సికింద్రాబాద్ లో 25,202, జూబ్లీహిల్స్ లో 25,866 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక అంబర్ పేటలో తప్ప మిగతా నియోజకవర్గాల్లో బిజెపిక్ ఆశించిన ఓట్లు పోలవ్వక పోవడంతో అభ్యర్థులు ఘోరంగా ఓడిపోయారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన సీనియర్లను కాదని డబ్బులున్న ఇతరులకు కిషన్ రెడ్డి టికెట్లు ఇచ్చారనే అపవాదును ఆయన మూట గట్టుకున్నారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి పై అలకభూమిన సీనియర్ పార్టీ నాయకుడు వెంకటరెడ్డితో పాటు పలువురు నేతలు ఇతర పార్టీల్లోకి జంప్ చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు, టికెట్టు ఆశించి భంగపడ్డ నాయకులు కిషన్ రెడ్డిపై కోపంగా ఉన్నట్లు తెలిసింది. తమకు టికెట్టు ఇచ్చిన ఇచ్చి తమ విజయానికి కిషన్ రెడ్డి సహకరించలేదని పోటీ చేసిన అభ్యర్థులు బహిరంగంగానే విమర్శలు చేశారు. ఈ పరిస్థితుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి విజయానికి సదరు నేతలు ఎంతవరకు కృషి చేస్తారో అనేది అనుమానంగానే ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

### బీజేపీ, బీఆర్ఎస్
# కుమ్మక్కు రాజకీయాలు

**మొదటి పేజి తరువాయి :**ఎన్నికల్లో దెబ్బకొట్టాలని బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి మధ్య చీకటి ఒప్పందం జరిగిందని మండిపడ్డారు. నిన్న ఒక పెళ్లి వేడుకలో కలిసి ఈటెల రాజేందర్ గెలుస్తున్నాడని బహిరంగంగా చెప్పిన మల్లారెడ్డిపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని వారికి మల్కాజిగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. ఎన్నికలయ్యాక కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. అంతకు ముందు ఇంచార్జీ హన్మంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సిరెడ్డి భూపతిరెడ్డి, వున్నారెడ్డి మాట్లాడుతూ విజయం కోసం అందరూ ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. **భారీ చేరికలు ...** జగద్గిరిగుట్టలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ కు చెందిన 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. వారికి సునీతా మహేంధర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. యునైటెడ్ డెమొక్రటిక్ అలయన్స్ సునీతారెడ్డికి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ నీలగోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జగద్గిరిగుట్ట, దుండిగల్ ప్రాంత సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు క్రమబద్ధంగా అమలు : ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : .ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని మల్కాజ్గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగత్గిరిగుట్ట 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ అధ్యక్షతన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృాఎష్ణ గౌడ్ సయ్యద్ రషీద్ భాయ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి సమక్షంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, ఎస్టి సెల్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట కాంగ్రెస్ లోకి భారీ చేరికలు..** జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి కృాఎష్ణా గౌడ్, రషీద్ ల ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపులో భాగస్వామ్యం అయ్యేందుకు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## బ్యాట్మింటన్ కోర్ట్ని ప్రారంభించిన ఎంపీఆర్



కాప్రా,మేజర్ న్యూస్.. ఉప్పల్ భాగాయత్ లో ఎలైట్ గేమర్స్ గారేజ్ అద్వర్యం లో బ్యాట్మింటన్ కోర్ట్ ని ముఖ్య అతిదిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ గామెర్స్ నిర్వాహకులు సురేష్ విజయ్ భాస్కర్, నర్సయ్యా ,బీమా నాయక్ ,ప్రభాకర్ ,సురేష్ ,విప్లవ్ రెడ్డి ,రాకేష్ నాయక్ ,యది రెడ్డి పాల్గొన్నారు



కాప్రా, మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో చిన్న చర్లపల్లి లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల పోచయ్య గౌడ్ ,నాగిళ్ల బాల్ రెడ్డి ,బోడిగాప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్ ,ఎస్ రాజు గౌడ్, క్రాంతి ,భాను చందర్, పాండు ముదిరాజ్, విజయ్ ముదిరాజ్ బాబు ముదిరాజ్, వినోద్ ,గోవిందా రాజ్, పెద్దపల్లి శ్రీనివాస్,గోపి మోడీ, ప్రేమ్ కుమార్ గౌడ్, వెంకట్రె డ్డి,,నసీర్,నర్సిరెడ్డి,సదానందం, శ్యామ్,రహమాన్, శివ, నాయుడు,కరుణాకర్ గోవర్ధన్, భాను నేత మహిళా నాయకురాళ్లు వుష్పలత ,సంధ్య,రమ రెడ్డి ,అరుణ ,నిర్మలా ,మున్ని ముదిరాజు ,గిరిజ ,శిరీష ,ఎల్లమ్మ , పాల్గొన్నారు

## కొండాకే ప్రజల ఆశీర్వాదం - సంగీతా రెడ్డి



హైదరాబాద్, 27 ఏప్రిల్ 2024: భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రజలందరి ఆశీర్వాదం ఉందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ ల్యాంకో హిల్స్ లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మీ 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని ఆమె చెప్పారు. తమ భవిష్యత్తు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని కావాలని వారు భావిస్తున్నారని కొండా సంగీతా రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## రవిమన్న్యుకు అరుదైన గౌరవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సుస్వర సుగుణ కళాభారతి వ్యవస్థ అధ్యక్షులు డాక్టర్ రవి మన్యకు వారి ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్నటువంటి సామాజిక సేవలు అనాధ పిల్లలకు ఉచిత వుస్తకాల పంపిణీ పేదలకు బియ్యం మరియు కళాకారునిగా తన ప్రతిభను చాటుతు ఘంటసాల ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ రాజకీయ నాయకులు ఫోటోలు ఆర్ట్ వేస్తూ తన ప్రతిభను సమాజానికి చాటిచెప్పారు ఇలాంటి సామాజిక మరియు వారి ఆర్గనైజేషన్ ద్వారా ఎంతోమంది కళాకారులను గుర్తించి నెలకొకసారి భక్తి గీతాలతో ఉగాదికి శ్రీరామనవమి సందర్భాలలో భక్తిసరమైన పాటలతో ప్రేక్షకులను వారి కంఠంతో మెప్పించగలిగాడు మహోన్నత వ్యక్తికి శనివారం రోజు జరిగిన యునైటెడ్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ఒక మహాసభలో వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ల చేతుల మీదుగా ఆయన ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డును అందుకున్నారు అవార్డు రావడం పట్ల ప్రముఖ జర్నలిస్టులు గాయని గాయకులు రాజకీయ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు వారు మాట్లాడుతూ సమాజంలో వారి సేవలు విరివిగా ఉంటాయని ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటారని ప్రజాసేవలోని తన జీవితం ఉంటుందని రవి మన్యు గారు తెలియజేశారు

## కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌ను సత్కరించిన మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి సమీర్ వలీఉల్లాను శనివారం మధ్యాహ్నం చాదర్‌ఘాట్‌లోని పార్లమెంట్ పార్టీ కార్యాలయాన్ని మాజీ కార్పొరేటర్,ఏస్సీ సెల్ మాజీ ఛైర్మన్ మిత్ర కృష్ణ సందర్శించి, ప్రత్యేకంగా సమీర్ వలీఉల్లానుకల్సి అభినందనలు తెలియజేశారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ పాత నగరంలో ముస్లీం సోదరులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననుచూసి తమ ఓటును హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించేందుకు ముందుకు వస్తుండడం ఎంతో అభినందనీయమన్నారు. పాతబస్తీ అన్నింటా అభివృద్ధి చెందాలంటే వచ్చే ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసీఉల్లా సమీర్‌కు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీర్ వసీఉల్లానుకల్సి అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ హాజ్రీ తదితరులుకల్సి అభినందనలు తెలిపారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ-19 మంది నామినేషన్ల తిరస్కరణ

## హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 38 మంది నామినేషన్ల ఆమోదం-పి.ఐ.శ్రీవిధ్య






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల నేపథ్యంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం రాత్రి పూర్తి అయింది. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అభ్యర్థులు,వారి తరపున హాజరైన ప్రతినిధుల ముందు హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి నేతృత్వంలో నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల సాధారణ పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య పర్యవేక్షించారు.హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి మొత్తం 57 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారని,క్రమ వద్ధతిలో వాటిని పరిశీలించి,పూర్తి వివరాలు,పత్రాలు సక్రమంగా ఉన్న నామినేషన్లను అధికారులు ఆమోదించారు. లోపాలున్న,సరిగ్గా వివరాలు సమర్పించని 19 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని పరిశీలకులు తెలిపారు. ఒక్కొక్క నామినేషన్ పత్రానికి సంబంధించి వివరాలు,పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు క్షుణ్ణంగా పరిశీలించారు. 57 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా,వివరాలు సరిగ్గాలేని 19 మంది నామినేషన్లు తిరస్కరించడడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 38 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు,తిరస్కరణకు గురి అయిన అభ్యర్థుల నామినేషన్లకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ అమౌంట్‌ను తిరిగి చెల్లిస్తామని ఆయన చెప్పారు. ఏందుకు నామినేషన్‌ను తిరిస్కరణకు గురిఅయిందో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను అభ్యర్థులకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,ఏ. ఆర్.ఓ.లు,అ.దికారులు,అభ్యర్థులు ప్రతినిధులు పాల్గొన్నారు .సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 57 మంది నామినేషన్ల దాఖలు.... 11 నామినేషన్ల తిరస్కరణ – కేవలం 46 మంది నామినేషన్ల ఆమోదం.....

## భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి

కాప్రా, మేజర్ న్యూస్.. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ లో ఆవిష్కరణ కార్యక్రమంలో . కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు హాజరై జెండా ఆవిష్కరించారు. ,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంపేట్ కార్పొరేషన్ గణనీయమైన అభివృద్ధి సాధించిందని, మునుముందు తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 9,10,8వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రజిత రవికాంత్, మేకల వెంకటేష్, కాసాని సుధాకర్ ముదిరాజ్, రవి కిరణ్, జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాకర్స్తో పాటు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవికాంత్, చంద్రగిరి సతీష్, చందు ముదిరాజ్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, దశరథ్, అజయ్ చౌదరి, స్వామి,దివాకర్ రెడ్డి, గౌస్, దూసకాంటి వెంకటేష్, కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, బైండ్ల నగేష్, మేకల మధుసూదన్, బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి, మహిళా నాయకులు కల్పనా, రోజా, రాణి, యువకులు మెహబూబ్, ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ మార్నింగ్ వాకర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఎమ్మెల్యే తలసాని ఎన్నికల ప్రచారం



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ మద్దతుగా సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్...బన్సీలాల్ పెట్‌లో అడుగడుగునా నీరాజనం పలికిన బస్తీ వాసులు.పజ్జన్న గెలువు ఖాయమని స్పష్టం చేసిన ఓటర్లు.ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ ఘన స్వాగతం పలికిన నాయకులు , కార్యకర్తలు ...ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ పార్లమెంటరి ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్, బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పద్మారావు గౌడ్‌ను భారీ మెజారిటీతో మనమంతా గెలిపించుకుందామని...ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ..సామాన్య కార్యకర్త నుండీ నేను ఈ స్థాయి వచ్చిన.తలసాని శ్రీనివాస్ యాదవ్, నేను మంచి మిత్రులం.సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలం గెలిచాం.అందరం మంచి మెజార్టీతో గెలిచాం.పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో మనం గెలవాలి.గతంలో సికింద్రాబాద్ నుండీ ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్రం నుండీ ఒక్క రూపాయి ఖర్చు తేలేదు, ఖర్చు చెయ్యలేదు. కిషన్ రెడ్డి జై శ్రీరాం, మోడీ అని చెప్పుకుంటూ ఓట్లు అడుగుతున్నాడు.ఇక దానం నాగేందర్ పేరు ఎత్తాలంటేనే సిగ్గు అనిపిస్తుంది.దానం నాగేందర్ మా పార్టీ నుండి గెలిచి, వేరే పార్టీలోకి వెళ్ళాడు.దానం నాగేందర్ ఎమ్మెల్యేగా రాజీనామా చెయ్యకుండా ఎంపిగా పోటీ చేస్తున్నాడు.రాబోయే రోజుల్లో ఉన్న పదవి పోతుంది. మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో 39 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలం గెలిచాం. దానం నాగేందర్ లాంటోళ్లు ముగ్గురు పార్టీ మారారు.ఎంత మంది పార్టీ మారిన ఏం కాదు, నాయకులను తయారు చేసుకుంటాం.రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీదే, మళ్లీ కెసిఆర్ గారే ముఖ్యమంత్రి .కచ్చితంగా సికింద్రాబాద్ పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని,దానం నాగేందర్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటడో తెలియదని దానం నాగేందర్‌కు ఒక్కరు కూడా ఓటు వేసే పరిస్థితి లేదు.బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డికి బిజెపి కార్యకర్తలే ఓట్లు వెయ్యం అంటున్నారన్నారు. పార్లమెంట్‌లో సికింద్రాబాద్ నుండీ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అడుగు పెడుతున్నాడు.ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి రెండు వారాలు కష్టపడి గెలిచి తీరుదామన్నారు.

# మైనార్టీలను అడ్డం పెట్టుకొని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ : కొండా



హైదరాబాద్, 27 ఏప్రిల్ 2024: మైనార్టీల ఓటు బ్యాంకు అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారనిచేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ డివిజన్ లోని మార్తాండ నగర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు చేసి అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి ఎవరు చెప్పుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. మైనార్టీల జపం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ తన పార్లమెంటు స్థానాన్ని విడిచిపెట్టి పారిపోయి కేరళలో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ మైనార్టీలు ఎక్కువ ఉంటే అక్కడ నుండి పోటీ చేసి గెలవాలని రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని కొండ విమర్శించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పిన విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ 400 పైచిలుకు స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. హఫీజ్ పేట లోని మార్తాండ నగర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కొండాపూర్ మీదుగా కొత్తగూడ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# సాయన్నలాగే సేవచేస్తా.. ఆదరించండి!!

**మొదటి పేజీ తరువాయి** :రాగిడి లక్ష్మారెడ్డి, నివేదితకు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్ కే ఓటేస్తామంటూ స్పష్టం చేశారు. మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న గెలుపు తథ్యమన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ ఎన్నికల్లోనూ గులాబీజెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు. అటు నివేదిత మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందితను పోగొట్టుకున్న తమ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. సాయన్నలాగే నిరంతరం సేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నామని మాట ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప 150వ డివిజన్ లో కాంగ్రెస్ కొత్తగా చేసిందేమీ లేదని తేల్చిచెప్పారు. పెన్షన్లు, పథకాలన్నీ బంద్ చేయడం తప్ప సర్కారు ఏం చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని నివేదిత స్పష్టం చేశారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ ఎన్నికల్లో గులాబీజెండాను గెలిపించాలని అందరికీ విన్నవించారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు ఆకుల హరితో పాటు సీనియర్ నాయకులు నర్సింహ ముదిరాజ్, సుజన్, దాసరి కర్ణ కుమార్, నారాయణ, భవాని, సువర్ణ, అనిత, మాధురి, చిత్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

# జంట జలాశయాల సందర్శన

## జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగర శివార్లలోని హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలను ఎండీ సుదర్శన్ రెడ్డి శనివారం సందర్శిం చారు.ఈ సందర్భ ంగా రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా అవుతున్న తాగునీటి సరఫరా ప్రక్రియ పరిశీలించారు. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్ జలాశయం నుంచి 20 ఎంజీడీలు, హిమాయత్ సాగర్ నుంచి 8 ఎంజీ డీల నీరు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నీటిని ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్, గండిపేట్ కాండూట్ పరి ,దిలోని వర్టికల్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేసి ఆయా ప్రాంతాలకు సరఫరా చేస్తారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సీజీఎం దశరథ్ రెడ్డి, సంబధిత జీఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

### జవహర్‌నగర్ కార్పొరేటర్ మేక లలిత యాదవ్

### 19వ డివిజన్‌లో గులాబి జెండా ఎగురవేసిన కార్పొరేటర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మేక లలిత యాదవ్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ 23 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం 19వ డివిజన్‌లో గులాభి జెండా ఎగురవేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను చూపుతు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఏప్రభుత్వం చేయని అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వృద్దులు, వితంతువులు, దివ్యాంగులకు అందుతున్న ఫించన్లతో వారు సుఖసంతోషాలతో జీవనం గడుపు తున్నారని పేర్కోన్నారు. స్థానికేతరులకు ఓట్లు అడిగే హక్కు లేదని, ఎల్లప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే జవహర్‌నగర్ ఎంతో అభివృద్ధి చేందుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కేసీఆర్ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో 18వ డివిజన్ ఇంచార్జి అహ్మద్ పాషా, జయంత్ కుమార్ యాదవ్, రాజుగౌడ్, లింగోజి, సంసుద్దీన్, రాజు, రవి, యాదగిరి, రాము, శ్రీనివాస్, అరుణ, స్వరుప, స్వప్న, మహేశ్వరి, మంగమ్మ తదితరులు పాల్గోన్నారు.



# వివిఎన్ఆర్ విజెఐఈటిలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం, సిఎస్ ఈ ( సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ అడ్వాన్స్డ్ డేటా ఎలిటిక్స్ ఫర్ ఇండస్ట్రీ పేరిట అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణితశాస్త్రం, డేటా ఎనాలిటిక్స్, సైబర్ భద్రత రంగాల్లో చోటు చేసుకున్న ఆధునిక పరిజ్ఞానాన్ని అభివృాఎద్ధి అవకాశాల గురించి దేశ విదేశాలకు చెందిన విద్యావేత్తలు పారిశ్రామికవేత్తలు తమ ప్రసంగాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్రోర్ డిడ్లేక్, ప్రొఫెసర్ సత్యనారాయణ గుప్తా, ప్రొఫెసర్ పి సుబ్రహ్మణ్యం శాస్త్రి, ప్రొఫెసర్ ఎస్ సాయి కృాఎష్ణ, ప్రొఫెసర్ బివిఎస్ దయాసాగర్, డా. ఎం సత్యనారాయణ, ప్రొఫెసర్ కేసి తివారి, డా. బి ముఖేష్ సింగ్ లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# నేడు ఎల్బీనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్ షో

- వనస్థలిపురం రైతు బజార్ వద్ద కార్నర్ మీటింగ్
- జయప్రదం చేయాలన్న మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః పార్లమెంట ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తు ఆమెకు మద్దతుగా టి. పిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రోడ్ షో కార్యక్రమం ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నట్లు టి పిసిసి క్యాంపెయిన్ క మిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం వనస్థలిపురం సుష్మా చౌరస్తా నుంచి భారీ ర్యాలీ జరుగుతుందని అనంతరం వనస్థలిపురం రైతు బజార్ వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యాష్కి సూచించారు. శనివారం వ నస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల దుర్మార్గపు పాలనను అంతమొందించిన కాంగ్రెస్ ప్రజల ఆదరణ కల్గిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తు ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్, బిజెపిలు తెరవెనుక బాగోతం నడిపిస్తున్నాయని ఆరోపించారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను నువ్వు గెలుస్తున్నావ్ అంటు మాజీ మంత్రి మల్లారెడ్డి చేసిన వాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలో కాంగ్రెస్ కూటమి ప్రభంజనం వీస్తుందని, పార్లమెంట్ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని వార్తలు వస్తున్నాయన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల పరిష్కా రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో తామంతా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగానే కొత్తపేటలో రిజర్వాయర్ ఏర్పాటుచేయడానికి కృషి చేస్తున్నామని, వరద ముందపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మదు యాష్కి గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్‌ప్రకాష్, రజిని, కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అద్యక్షులు మకుటం సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే మాదిగల మద్దతు

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ప్రకటన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం మాదిగలు అందరూ కృాఎషి చేస్తారని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పాపయ్య మాదిగ అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క టికెట్ కూడా కేటాయించలేదన్నారు. ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటి అయ్యి చర్చించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి నిజంగా అన్యాయం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికల తరువాత మాదిగలకు నామినేటెడ్ పోస్టులలో సముచిత స్థానం కల్పిస్తామని హామీని ఇచ్చినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు కలిసే అవకాశం ఇవ్వలేదని, తన గోడును ఏనాడు పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, దళితుల అసైన్డ్ భూములను లాక్కున్నారని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూడా ఎస్సి వర్గీకరణపై దటవేత ధోరణి అవలంభిస్తుందన్నారు. ప్రధాని మోదీ కూడా ఎన్నికల సమయంలో మాదిగలకు మభ్యపెట్టేందుకు ఎస్సి వర్గీకరణపై కేవలం ప్రకటనలు మాత్రమే చేశారని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు మాదిగలకు ద్రోహం చేశాయని, రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం చెబుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం పని చేస్తాము పాపయ్య మాదిగ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంద్రవెల్లి వెంకటయ్య, మేడి రమణ, కేదాసి మోహన్, చింత బాబు, నాగారం బాబు, మంచాల యాదగిరి, మల్లెపోగు శ్రీనివాస్, పి.జంబులయ్య, అందె రుక్కమ్మ, జిడి.నర్సింహా, చిన్నగళ్ళ యాదయ్య, గంట సుదర్శన్, కోత్వాల్ దార్ కృాఎష్ణ, భీమ్, రవికిరణ్, శంకర్, అమృాఎత, జ్యోతి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

### పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి

అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అంబర్‌పేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబర్పేట్ 6 రోడ్ పార్టీ కార్యాలయం లో కార్యకర్తలతో కేక్ కట్ చేసిన ఎడ్ల సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ పై ఎదురు దాడి చేస్తుందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాధవరెడ్డి గారు,గాజుల గోపాల్, రాహుల్, ప్రకాష్ రెడ్డి,దయానంద్, పణ్రీత్ రెడ్డి, సాయిపూర్ణ తేజ పాల్గొన్నారు



# వనస్థలిపురం రక్షక భటులకు మజ్జిగ పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవేసవి తాపం దృష్ట్యా జాగృతి అభ్యుదయ సంఘం, వనస్థలిపురం భక్త సమాజం వారు వనస్థలిపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో 120 మంది పోలీసు సిబ్బందికి శనివార ం ఆయుర్వేద గుణాలతో కూడిన చల్లటి మజ్జిగను స్టేషన్ ప్రాంగణంలో అందజేశారు. భరించలేని విపరీతమైన ఎండలో క ఊడా అలుపెరగక శాంతి బధ్రతల పరిరక్షణ విధులను బాద్యతగా నిర్వహిస్తున్న వనస్థలిపురం పోలీసుల సేవలను గుర్తించి వారి ఆరోగ్యానికి ఎటువంటి ఆటంకాలు కలగకూడదనే ఆలోచనతో ప్రజల తరపున కృతజ్ఞతగా ఈ మజ్జిగ పంపిణీని చేపట్టినట్లు జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. అధిక ఎండ, చలి, వాన లాంటి ప్రతి కూల వాతావరణంలో మనం సహజంగా బైటకు అడుగు వేయకుండా ఇంటి పట్టునే సేద తీరుతామని, కానీ పోలీసులకు అటువంటి అవకాశం ఉండదని 24 గంటలు ప్రజల రక్షణ కోసం తన ఆరోగ్యాన్ని కుటుంబాన్ని లెక్క చేయకుండా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉంటుందని అటువంటి పోలీస్ వ్యవస్థను గుర్తించి వారికి మజ్జిగను అందించడం అభినందనీయమని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు డా. సిరిపురం అప్పారావు అన్నారు. ప్రస్తుత సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి సహకారంతో, మరొక సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు ఆశీర్వాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం డిఐ రవికుమార్, ఎస్ఐలు మాధవరెడ్డి, ఏడుకొండలు, పరమేష్ ల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు శ్రీనివాస్, రఘుపతి, శంకరయ్య, లింగారెడ్డి, సిబ్బంది గణేష్, వీరు, వెంకటరాములు, రాంబాబు, శ్రీనివాస్, కిరణ్, లలిత, వెంకటేష్, మల్లికార్జున్, నాగరాజు, శ్రీశైలం, సంజీవరెడ్డి, శంకర్‌లతో పాటు హోమ్ గార్డులు సైదులు, హరిప్రసాద్, నరేష్, ప్రేమలతలతో పాటు జాగృతి సభ్యులు యాదా రామలింగేశ్వర్‌రావు, రవిశర్మ, శ్రీరాములు, బి. లక్ష్మణరావు, డి. వెంకటరామిరెడ్డి, రఘునాద్ యాదవ్, కుప్పా కళ్యాణ్, బి. అర్జున్, శ్రీధర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పరుచూరి రఘుబాబు నాటకోత్సవాలు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయ నాటక, నాటికల పోటీలు2024 రవీంద్రభారతిలో 3రోజుల పాటు ఘనంగా, స్ఫూర్తివంతంగా జరిగాయి. 17 నాటికలను ప్రదర్శించారు.అమరావతి ఆర్ట్స్అమృతహస్తం నాటిక, గోవాడ క్రియేషన్స్ మూల్యం నాటిక, కాపలా, నిశ్శబ్దమా నీ ఖరీదెంత, భూతకాలం, కపిరాజు, అనూహ్యం, జైజవాన్ .జైకిసాన్ నాటికలను ప్రదర్శించారు.సినీనటుడు మురళీమోహన్, పరుచూరి గోపాలకృష్ణ, ఆర్.నారాయణ మూర్తి, జీవితరాజశేఖర్ తదితర సినీరంగస్థల ప్రముఖులు హాజరయ్యారు. పరుచూరి



వెంకటేశ్వరరావు రచిం చిన ముచ్చటగా మూడు-పుస్తకావిష్కరణ జరిగింది. రంగస్థల నటి కే.విజయలక్ష్మికి పరుచూరి విజ యలక్ష్మి స్మారక రంగస్థల పురస్కారాన్ని ప్రదానం చేసారు.

# భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల బైక్ ర్యాలీ

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలి : హరివర్ధన్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృాఎషి చేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో మల్కాజ్ గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నాయకులు వున్నారెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సప్తపది గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృాఎత స్థాయి సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృాఎషి చేయాలని, ఎల్లవుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి సునీత మహేందర్ రెడ్డిని, భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఇంటింటికీ రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ అభివృాఎద్ధి పథకాలను తెలియజేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు, ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫీయా బేగం, నిజాంపేట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షులు అంజద్, గిరిజన నాయకులు రాంచందర్ నాయక్, యువ నాయకులు కోలన్ బాల్రెడ్డి, ఆయా డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాఖండం



వేసవిలో స్విమ్మింగ్ ఫూల్ లేదా చెరువులోనో బాలలు దూకుతున్నారా అన్పిస్తుంది కదూ..కానీ ఇది కళాఖండం. బస్ భవన్ ఎదురుగా పార్క్ లో ఏర్పాటు చేశారు

;ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బీఆర్ఎస్ జెండా మోసి కార్యకర్తలకు అండగా ఉంటాము

### రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తాం : ఎమ్మెల్యేలు కేపీ, మాధవరం



దుండీగల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తామని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని, బీఆర్ఎస్ జెండా మోసి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృాఎష్ణారావులు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించి, సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి గమ్యాన్ని ముద్దాడిందన్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టిందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేపి వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**హర్షం** ః చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులకోసం కూల్ వాటర్ సౌకర్యం కల్పించారు. సంస్థ కార్యదర్శి పి.పద్మజకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.మండే వేసవిలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కార్మిక వ్యతిరేక, మతోన్మాద బిజెపిని ఓడించండి

## - ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను కాపాడండి - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక, మతోన్మాద బిజెపిని ఓడించి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కార్మికులు, ఉద్యోగులకు ఎంతో కీలకమైనవని నరేంద్రమోడీ ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించి కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తు కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. శనివారం ఆటోనగర్‌లో నిర్వహించిన ఎన్నికలు - కార్మికుల కర్తవ్యం పేరుతో ఏర్పాటు చేసిన సదస్సులో భూపాల్ పాల్గొని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులపై దాడి పెరిగిందని, 44 కేంద్ర చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. వీటి వల్ల దేశ స్వాతంత్ర్యానికి ముందు తర్వాత కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాశారని భూపాల్ మండిపడ్డారు. **భువనగిరిలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించుకోవాలి...** కార్మిక వర్గ పక్షపాతి, ప్రజా ఉద్యమ నాయకుడు భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సదస్సులో పాల్గొన్న సిఐటియు నాయకులు భూపాల్, చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డిలు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. చిన్న తనం నుంచి ప్రజా ఉద్యమాల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న జహంగీర్ ను గెలిపించు కోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సదస్సులో జిల్లా కమిటి సభ్యులు ఎం. వీరయ్య, సిహెచ్. వెంకన్న, జి. చైతన్య, భీమానాయక్, లింగంయాదవ్, క్రీడానాయకులు టి. రాములు, బాలక్రిష్ణ, శివుడు, రావుల రాజు, యాదయ్య, శ్రీదేవి, సుబద్ర, సుగుణ, ఎల్లయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి'-ప్రొ.యోగేంద్ర యాదవ్

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్ళు,రాజ్యాంగ విలువలు, పౌరులు సామాజిక సంస్థల బాధ్యత'అంశంపై ఓయూ ఆర్ట్స్ కాలేజీ లో సదస్సు జరిగింది.విద్యార్థులు,పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా భారత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసింది.ప్రొ.ఏ.నాగేశ్వరరావు,ప్రొ.సుకుమార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నేషినల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ , ప్రజాసంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'ఎన్నికల నియమావళి సామాన్యులకేనా బడానేతలకు వర్తించదా?' -అని ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్( భారత్ జోడో అభియాన్ ,బీజేఏ)ప్రశ్నించారు. రాజకీయసామాజిక ఆర్థిక సమానత్వం అందరికి చెందాలని , రాజ్యాంగ విలువలు కొనసాగాలని అన్నారు. రాజ్యాంగ విలువలు అమలు కావడం లేదని 20కోట్ల మంది మైనార్టీలను ద్వితీయశ్రేణి పౌరులుగా భావించడం తగదన్నారు. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులను జైలు పాలు చేయడం.కేంద్రప్రధాన ఎన్నికల కమిషినర్ తన పదవికి అర్థాంతరంగా రాజీనామాచేయడం ..ఇటీవల జరిగిన పరిణామాలు ఆంధోళన కలిగిస్తున్నాయన్నారు. ఎమర్జన్సీకాలంలో కూడా ఎన్నికల సమయం 2నెలలు ముందు దేశంలో స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉండేదని, కానీ నేడు ఈ ఎన్నికల సమయంలో నిర్భంధ వాతావరణం ఉండటం నిత్యం పత్రికల్లో అందరూ చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.మీడియా ఏకపక్షంగా వ్యవహరించడం , నిష్పక్షపాతంగా ,సత్యాలను రాయడం లేదని అమెరికాలో ఇలా లేదన్నారు. ప్రజలే గొప్ప మీడియా అని సామాన్యులే గొప్ప న్యాయనిర్ణేతలని , మౌత్ పబ్లిసిటీతో సామాన్యులు కూడా దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగవ్యవస్థలు ఏకపక్షంగా పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు ఎలక్టోరల్‌బాండ్స్ విషయంలో చూపిన చిన్న చొరవ గొప్ప మార్పును తెచ్చిందని, కానీ న్యాయవ్యవస్థ, మీడియా పూర్తిస్థాయి సేవలు అందించాలని, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడాలని కోరారు. .సామాన్యులు కూడా సమాజపరివర్తనకు తమ వంతు బాధ్యతగా చేసే చిన్న పనులే గొప్పమార్పును తెస్తాయన్నారు.అందుకై ముందుకు కదలాలని అన్నారు.స్వల్పకాలిక లక్ష్యాలు(లోక్‌సభ ఎన్నికలు), దీర్ఘకాలిక లక్ష్యాలు (ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణ) అందరి బాధ్యత అని ప్రొ?యోగేంద్ర యాదవ్ పేర్కొన్నారు.

# హరిహరపురంలో సీనియర్ సిటిజన్స్ యోగా షెడ్డు కూల్చివేత

## గుర్తించి దుండుగులపై చర్యలు తీసుకోవాలన్న సీనియర్ సిటిజన్స్

## సీనియర్ సిటిజన్స్ హక్కులను కాపాడాలి : సీనియర్ సిటిజన్స్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అనుమతితో కాలనీ సీనియర్ సిటిజన్స్ తమ కాలక్షేపం కోసం కాలనీలోని ఖాళీ స్థలంలో వేసుకున్న షెడ్డును గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారు. కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అనుమతితో కాలనీలోని ఖాళీ స్థలంలో తామంతా యోగా చేసుకోవడంతో పాటు తామంతా ఒక చోట కూర్చునే మానసిక ప్రశాంతత కోసం ముచ్చటించుకోవడం కోసం వేసుకున్న షెడ్డును గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేయడం దారుణమైన విషయమని ఈ విషయంలో పోలీసులు కల్పించుకొని దుండగులను గుర్తించి తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సీనియర్ సిటిజన్స్ కోరారు. శనివారం హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆసరా సర్కిల్ కమిటి అధ్యక్షుడు పాటి యాదిరెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం వారంతా మానసిక ప్రశాంతత కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్డును కూల్చి వేయడం దారుణమైన విషయమన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, నాయకులు ప్రత్యేక దృష్టి సారించి తమకు న్యాయం చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌ను కేవలం ఓటర్లుగా కాకుండా సమాజంలో భాధ్యత గల పౌరులుగా, సమాజానికి తమ అనుభవాలను అందించే గురువులుగా భావించాల్సిన అవసరం ఉందని అలా కాకుండా సీనియర్ సిటిజన్స్ హక్కులను కాలరాసే విధంగా చర్యలు ఉన్నాయని పాటి యాదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాట్సాప్ గ్రూప్‌లో సీనియర్ సిటిజన్స్‌ను అవహేళన చేసే విధంగా పోస్టులు పెడుతున్నారని కాలనీ సీనియర్ సిటిజన్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు వయసు పెరిగే కొద్ది సీనియర్ సిటిజన్స్ అవుతామనే ఆలోచనలో ఉండాలని సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించకపోయినా కనీసం పెద్దలుగా తమ హక్కులను కాలరాయకుండా ఉంటే చాలని కాలనీ సీనియర్ సిటిజన్స్ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు స్వతంత్రరెడ్డి, కార్యదర్శి ఈశ్వర రాయుడు, ఉపాధ్యక్షులు వి.ఎ.కె మూర్తి, విజయభాస్కర్, నారాయణరెడ్డి, ఆసరా సర్కిల్ కమిటి కార్యదర్శి హర్‌నాద్, తులసన్న, నర్సింహ్మాచార్యులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం



టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గాంధీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ,బీఆర్ఎస్‌పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నాయి-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# అభినందన



ప్రొ.యోగేంద్రయాదవ్ (భారత్ జోడో అభియాన్ బీజేఏ ) ఓయూ వచ్చిన సందర్భంగా నేషనల్ ఓబీసీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ , ఓయూ విద్యార్థులు, బీసీ నేతలు ఆయనకు ఆహ్వానం పలికి దేశంలో ప్రజాస్వామ్యవిలువల పరిరక్షణకు యోగేంద్ర యాదవ్ చేస్తున్న కృషిని అభినందించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్




టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నానరామ్మూర్తి, ఆమె తనయుడు బీఆర్ఎస్‌నేత రోహిత్‌లు మాజీ మంత్రి కేటీఆర్‌ను కలసి అభినందించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## తన ఇంటిని కబ్జాచేసిన కిరాయిదారుడి మీద కఠిన చర్యలు తీసుకోవాలంటూ అఫ్జల్‌గంజ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కిరాయిదారుడు తన ఇంటి బలవంతంగా తమ ఇంటి తాళాలను పగులగొట్టి కబ్జాకు పాల్పడిన కిరాయి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు అఫ్జల్‌గంజ్ పోలీసులను ఆశ్రయించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ... మహరాజ్‌గంజ్ ప్రాంతానికి చెందిన దామర కృష్ణకుమార్,అనురాధ దంపతులకు ముగ్గురు సంతానం కలదు. వీరికి 300 గజాల స్థలంలో పురాతన ఇల్లు ఉంది. ఇదే ఇంటిలో ఐదుగురు కిరాయిదారులు మడిగెల్లో అద్దెకు ఉంటున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం దామర కృష్ణకుమార్ గుండెపోటుతో చనిపోవడంతో,ఆ ఇంటిని ఖాళీచేసి,వేరే ఇంటివద్ద నివస్తున్నారు. 2019లో కిరాయి దారుడు కన్నయ్య ఇంటిని కబ్జా చేస్తున్నాడని తెలియడంతో,అతన్ని ఇంటిని ఖాళీ చేయమని చెబితే తాను ఖాళీ చేయనని,కోర్టుకు పిల్ దాఖలు చేశాడని,గత ఏడాది సెప్టెంబరు,8వ తేదిన కన్నయ్య,ఆయన కుమారులు ఇంటి తాళాలు పగులగొట్టి,లోనికి ప్రవేశించడంతో,తాను,తన కూమార్తెతోకల్సి అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితురాలు తెలిపారు.

# దేవుని పేరు చెప్తే ఓట్లు పడవు అభివృద్ధి చేస్తే ఓట్లు పడతాయి

● ఎమ్మెల్యే మల్లారెడ్డి ● ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా : ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్, మేడ్చల్ నియోజకవర్గ పరిధి నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ రెట హోటల్ లో శనివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ క్యాడర్ కి దిశా, నిర్దేశం చేశారు. పార్టీ గెలుపు కోసం అందరూ సమన్వయంతో పని చేయాలని వారు కోరారు. తదనంతరం బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి, ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరికి ఈటల ఏం చేసిండు బిజెపికి క్యాడర్ లేదు, లీడర్ లేదు తను స్థానికుడు కాదు, దేవుని పేరు చెప్తే ఓట్లు పడవు అభివృాఎద్ధి చేస్తే ఓట్లు పడతాయి. ప్రజలు అన్ని గమనిస్తున్నారు నిన్న ఒక పెళ్లిలో మంచితనంతో పలకరించిన పాత మిత్రుడు అని స్పోర్టివ్ గా అన్నాను. దానిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇక్కడ గెలిచేది లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. బంగారం లాంటి మనిషి లక్ష్మారెడ్డి మేమంతా బాధ్యత తీసుకొని, కంకణం కట్టుకొని గెలిపిస్తాం. అంతా కలిసి పనిచేసి, గెలిపిస్తాం. కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మరు మన బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరిగింది. లీడర్ పోతే క్యాడర్ పోలేదు. పార్టీ బలంగా ఉంది అని అన్నారు. తదనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరినీ ఒక్క తాటి మీదకి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న మన భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొందరు అన్ని పదవులు అనుభవించి, పార్టీకి మోసం చేసి వెళ్లిపోతున్నారు. వాళ్ల అందరికీ ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే.. రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేశాయని అన్నారు. బీఆర్ఎస్ క్యాడర్ చాలా బలంగా ఉందన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉన్నాను, ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నాను. ఇప్పుడు భగవంతుడు లాంటి కేసీఆర్ నాకు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి, ఆశీర్వదించండి. మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల మీద ప్రేమ లేని వారికి, పరిపాలన అంటే తెలియని వాళ్లకు, కరోన కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏం అభివృాఎద్ధిని అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి చమకూరి భద్రారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత, సభాధ్యక్షుడు శ్రీధర్, తిరుపతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఉద్యమ కారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ కార్పొరేటర్ బిజెపిలోకి!

బిజెపి చీఫ్ సమక్షంలో బిజెపిలో చేరనున్న రావుల శేషగిరిరావు
కుత్బుల్లాపూర్ బిజెపికి బలం చేకూరే అవకాశం



కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్ : సీనియర్ కార్పొరేటర్(గాజుల రామారం) రావుల శేషగిరిరావు బిజెపిలో చేరనున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని నిజాంపేట్ లో జరిగే బిజెపి ఎన్నికల బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బిజెపిలో చేరనున్నారు. రావుల శేషగిరిరావు ఒక పర్యాయం కౌన్సిలర్ గా, మూడు పర్యాయలు కార్పొరేటర్ గా గెలుపొంది ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోవడం ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలు ఇతర పార్టీలలో చేరుతున్నారు. అదే కోవలో గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజా ఆకర్షణ పరిపాలన కు ఆకర్షితులై బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఏప్రిల్ 29 సాయంత్రం నాలుగు గంటలకు గాజుల రామారం డివిజన్ మహారాజ్ గార్డెన్ నుండీ తన అనుచరులతో కార్యకర్తల తో తరలి వెళ్లి నిజాంపేట్ కార్పొరేషన్ హనుమాన్ దేవాలయం వద్ద జరిగే బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ లో చేరనున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వట్టెపు యాదయ్య

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం భారాస పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టెపు యాదయ్య ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వయ ంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యాదయ్యకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్‌లో వట్టెపు యాదయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత స్థానాలు కల్పిస్తారని, కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా పని చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని వ ట్లెపు యాదయ్య ముదిరాజ్ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పని చేసి, పార్లమెంట్ ఎన్నికల్లో మాల్కాజ్‌గిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పాటు పడతానని పేర్కొన్నారు.

# బన్సీలాల్ పేట్‌లో అడుగడుగునా నీరాజనం పజ్జన్న గెలుపు ఖాయం

● స్పందించిన స్థానిక ఓటర్లు ● పద్మారావు గౌడ్‌ని భారీ మెజారిటీతో మనమంతా గెలిపించుకుందాం - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
● ఐదు సంవత్సరంలో కిషన్ రెడ్డి చేసింది ఏమీ లేదు



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గారికి మద్దతుగా సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట లో ఎన్నికల ప్రచారం మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ నిర్వహించారు.బన్సీలాల్ పెట్ లో అడుగడుగునా నీరాజనం పలికిన బస్తి వాసులు. పజ్జన్న గెలువు ఖాయమని స్పష్టం చేసిన ఓటర్లు. ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ కి ఘన స్వాగతం పలికిన నాయకులు , కార్యకర్తలు ...ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ పార్లమెంటరి ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్ , బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.... బి.ఆర్.ఎస్ పార్ట్ కి ఓటు వేసి పద్మారావు గౌడ్ ను భారీ మెజారిటీతో మనమంతా గెలిపించుకుందాం అని ఎం.ఎల్.ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆరు ఎమ్మెల్యేలు భారీ మెజారిటీతో గెలిచామని అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలువు పొందుతారని స్పష్టం చేశారు. బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి శ్రీరాముడు పేరు చెప్పుకొని మోడీ పేరు చెప్పుకొని ఓటు అడుగుతున్నాడు తప్ప నియోజకవర్గానికి ఐదు సంవత్సరంలో ఖర్చుపెట్టి లేదు అని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ పలు పార్టీలు మారారని రాబోయే రోజులో ఉన్న పదవి కూడా పోతుందని తెలిపారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీదే, మళ్లీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి అని స్పష్టం చేశారు.కచ్చితంగా సికింద్రాబాద్ పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది అని పేర్కొన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి రెండు వారాలు కష్టపడి గెలిచి తీరుదాం అని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి జీవిత ఆశయాన్ని తెలుసుకుని మనుగడ సాధించాలి : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతీ విద్యార్థి అభద్రతా భావాలను తొలగించుకుని, జీవిత ఆశయాన్ని తెలుసుకుని మనుగడ సాధించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఇంటర్మీడియట్ పరీక్షల్లో టాపర్ గా నిలిచిన కుత్బుల్లాపూర్ కు చెందిన చర్మ్మి వనపల్లిను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మట్లాడుతూ నేటి సమాజంలో బాలురకు సమానంగా అన్ని రంగాల్లో పోటీపడుతూ బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థిని చర్మ్మి వనపల్లికి హామి ఇచ్చారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలో స్టేట్ టాపర్ గా నిలిచిన చర్మ్మి వనపల్లికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్ల రవికుమార్, మండవ శ్రీనివాస్ గౌడ్, ప్రసూన నగర్ కాలనీ అధ్యక్షులు రాంచందర్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేద్దాం

## - నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పార్టీ ప్రచార కార్యాచరణ పై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటింరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దామని అన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రోజు వారీగా చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారాలు అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించి, కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి మనందరం మరింత కృషి చేసి అత్యధిక మెజారిటీ ఓట్లు వేయించాలని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, ఆకుల నరేందర్, కొన్నింటి శామ్యూల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బంధిగ బాలనర్సింహా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శేఖర్ గజానంద్, తిరుపతయ్య, మహేందర్, జల్లా శివ, ఇమ్ము, భరత్, నరేష్, సత్యం, యుగంధర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన సింగాపురం యువకులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: నరేంద్ర మోదీ పాలనను కొనసాగించేందుకు దేశంలోని యువకులంతా కృతనిశ్చయంతో పని చేస్తున్నారన్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డుకు చెందిన సుమారు 50 మంది యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇప్పుడిప్పుడే యువతీ యువకులకు అవగాహన ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పంపించిన నిధులను తమవిగా ప్రచారం చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఇటీవల బీజేపీలోకి భారీగా చేరికలు పెరిగాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, మోడీకి ఓటు వేయాలన్నారు. కాబట్టి చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఓటు శాతం పది రెట్లు పెంచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు.లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ తనకు దక్కనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భాగం కావాలన్ని లక్ష్యంతోనే బీజేపీలో చేరామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బీజేపీ కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# రోబోటిక్ ద్వారా అధునాతన శస్త్రచికిత్సతో రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: సూడాన్ కు చెందిన 61 ఏళ్ళ, మహిళ మొహమ్మద్ ఫాగిడా, మూత్ర సంబంధ అవరోధం రుగ్మతతో బాధపడుతూ ఆ దేశంతో పాటు మన దేశంలోకూడా అనేక హాస్పిటల్స్ కు వెళ్లడం జరిగింది. కానీ ఆమెకు ఎక్కడ కూడా సరైన పరిష్కారం దొరకలేదు, ప్రయోజనం లేకపోయింది, ఆమె పరిస్థితి మరింత దిగజారి దీనివల్ల ఆమెకు మూత్రనాళలు అవరోధం కలిగి మూత్రపిండాలు వైఫల్యానికి కారణం అయింది. దీనికి తోడు ఆమెకు ఇదివరకే డీప్ వెయిన్ థ్రాంబోసిస్ ( దీనికి రక్తం పలచబడే మాత్రలు వాడుతున్నది) మధుమేహం,రక్తపోటు తో బాధపడుతున్నారు. ఈ మూత్ర సంబంధిత అవరోదానికి సరైన పరిష్కారం దోరకక ఆమె మనోవేదనకు గురయ్యారు. చివరకు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ ఎ.వి రవికుమార్ – సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ ను సంప్రదించడం జరిగింది. డాక్టర్ ఆమెకు అల్ట్రాసౌండ్ స్కాన్, క్షుణ్ణంగా సిటీ స్కాన్, బయాప్సీ పరీక్షలు చేసి రెటపెరిటోనియల్ ఫైబ్రోసిస్ అనే అరుదైన వ్యాధి ఉన్నది అని గుర్తించారు.డాక్టర్ రవి కుమార్ ఆమె ఆరోగ్య సమస్యల దృష్ట్యా వారికీ రోబోటిక్ సర్జరీ యొక్క వినూత్న ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించారు, ఇది చాలా ఖచ్చితత్వంతో మరియు మెరుగైన ఫలితాలు అందిస్తుంది. ఈమెకు రోబోటిక్ యూరిటెరోలిసిస్, ఓమెంటల్ ర్యాపింగ్ సర్జరీ చేయడం జరిగింది.ఈ వ్యాధి వల్ల ఆపరేషన్ చేసే సమయంలో రక్త నాళాలతో వచ్చిన సవాళ్ళను అధునాతన రోబోటిక్స్ శస్త్రచికిత్సను సమర్థవంతంగా నిర్వహించి పేషెంట్ ను కాపాడటం జరిగింది. శస్త్రచికిత్స అనంతర కాలం లో, రెండు మూత్ర నాళాల అడ్డంకి నుండి ఉపశమనం పొందడంతో రోగి మూత్రపిండ వైఫల్యం నుండి బాగా కోలుకున్నారు. రోగి తన రోజువారీ కార్యకలాపాలను 3వ రోజు నుండి తిరిగి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భం గా రవికుమార్ మాట్లాడుతూ, సాంప్రదాయకంగా, ఇటువంటి వ్యాధులకు చికిత్స చేయాలంటే ఓపెన్ సర్జరీ (పెద్ద కోత తో) నిర్వహించాలి.




ఎందువల్ల అంటే మూసివున్న ఫైబరస్ కణజాలం నుండి మూత్ర నాళాలను విడుదల చేయడం అంటే పెద్ద సవాలుతో కూడుకున్నది. దీనివల్ల చాలా రక్తం పోవడం వల్ల పేషెంట్ ఎక్కువ రోజులు హాస్పిటల్ లో ఉండవలసి వస్తుంది. కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం (నెలలు) పడుతుంది. ఈ రకమైన సంక్లిష్ట యూరాలజికల్ సర్జరీలు ఉన్న రోగులకు,సాంపద్రాయ శస్త్రచికిత్స కంటే రోబోటిక్స్ తో మంచి ఫలితాలను సాధిస్తున్నాం. ఈ విధానం శారీరక గాయాన్ని తగ్గించడమే కాకుండా రికవరీ ప్రక్రియను వేగవంతం చేస్తుంది, రోగులు వారి సాధారణ జీవితాలను తిరిగి ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుంది. అధునాతన సాంకేతిక కీహోల్ రోబోటిక్స్ సర్జరీస్ తో అనుభజ్ఞులైన డాక్టర్స్ తోనే ఇటువంటివి సాధ్యం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యురాలాజిస్ట్ డాక్టర్ ముధుసూధన్ రెడ్డి ,డాక్టర్ పార్ధ శ్రీ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.. బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీ పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన ఫతేనగర్ డివిజన్ కార్యకర్తలు చంద్ర శేఖర్, శైలు యాదవ్ శ్రీనివాస్, కుమార్ గౌడ్, సాయిరాం నాయకులు కాంగ్రెస్ పార్టీ పార్టీ తీర్థం పుచుకున్నారు. వారికి బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ విజయానికి కృషి చేయాలని రమేష్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రమేష్, బాకీ, మాధురి రాము, దండు యాదగిరి, కూకట్ పల్లి మున్సిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఇజాజ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని 5వ ఫేస్ నార్త్ బ్లాక్ ఎన్ఎస్ఎల్ లోద 4వ ఫేస్ వరకు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ..ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపీహెచ్బీ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని అన్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్లు, పార్కులు, ఇండోర్ స్టేడియంలు నిర్మించుకున్నామని ఇందుకు కృతజ్ఞతగా.. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఈ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, కట్టా నర్సింగ్ రావు, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరు గోపి, శేఖర్ రెడ్డి, రామయ్య, వి వి రావు, సీతారామయ్య, నాగేశ్వరరావు, ముక్కంటి, ప్రసాద్, పాండు, శ్రీరామ్మూర్తి, సాంబశివరావు, గణేష్ నాయక్, కిషోర్, బాలు, పున్నారావు, రాజా వెంకటరావు, తిరుపతి, వేణుగోపాల్, ఏసుబాబు, పెద్దిరాజు, భారతి, భవాని, రమాదేవి, లత, హేమ, వెంకటలక్ష్మి, పద్మ, సుకన్య, పద్మా రెడ్డి, సంగీత, సుబ్బలక్ష్మి, అనురాధ, కృష్ణకుమారి, కుమారి, బేగం, రాజేశ్వరి, నగిన, జాన్ బీ, సైరాబాను, కాంతమ్మ, లక్ష్మి, మల్లికాంబ, స్వరూప, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీ నిరంకుశత్వ వైఖరికి నిరసనగా, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ అడ్వకేట్ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని నేతలు ప్రకటించారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ భత్తుల కృష్ణ, అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసాని సురేష్ గౌడ్ లు మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలిస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. తాము బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సీటు రాకుండా అడ్డుకుంటామని వెల్లడించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు అధికారం ఇస్తే హిందువుల తాళిబొట్లను తీసుకపోయి ఒక వర్గం చేతిలో పెడతారని విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన మోడీ పాలకుడుగా అనర్హుడని హెచ్చరించారు. ఈ విషయమై న్యాయవాదులంతా దేశవ్యాప్తంగా నిరసనలు ప్రకటిస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో అడ్వకేట్లు ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్, బిజెపి మధ్య ఉన్న చీకటి ఒప్పందాన్ని ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. తామంతా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు గడప గడపకు ప్రచారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడ్వకేట్ జేఏసీ ఉపాధ్యక్షులు దుర్గ భవాని, మేడ శ్రీను, కో కన్వీనర్లు పి రాజేష్, జి రామారావు ,మంజుల, అనురాధ ,రాజేష్, వెంకటేష్ ఇంద్రపల్లి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి–ఎన్నికల పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య

# పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

## ఎండలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలవద్ద చల్లటి నీరు,షామియానా–షెడ్‌లను ఏర్పాటు చేయాలి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః పార్లమెంట్ ఏన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులందరు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఏన్నికల పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏ.ఆర్.ఓ.,పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్‌సభ ఏన్నికలు పూర్తిఅయ్యేవరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని,ఏన్నికల ప్రక్రియలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆమె తెఇపారు. ఏన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలన్నారు. ఏండలు తీవ్రంగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో చల్లటి మంచినీరు ఉంచాలని,షామియానా,షెడ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఈ సి ఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్న విధంగా విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని,డి.ఆర్.సి.కేంద్రాల్లో స్ట్రాంగ్ రూమ్,పోలింగ్ కేంద్రాలు మూడంచెల పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫ్రీ పోల డే,పోల్ డే రోజు ఓటింగ్ యంత్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ఆర్.ఓ.కు తెలియజేయాలని,సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ.ఆర్.ఓ.లు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు ఏప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెట్టాలని,పోలింగ్ కేంద్రాలవద్ద సి.సి.కెమెరాలను అమర్చాలని ఆమె అన్నారు. ఏన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్ ప్రసంగిస్తూ ఏన్నికలు స్వేచ్ఛగా,సజావుగా జరిగేలా చూడాలని,అధి కారులందరు,అభ్యర్థుల ఏన్నికల వివరాలను పకడ్బందిగా నమోదు చేయాలని, అభ్యర్థుల వ్యయంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఏక్కడైన నిబంధనలను ఉల్లంఘిస్తే,వారిమీద తగిన చర్యలు తీసుకుంటామని,అధికారులంతా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని,10లక్షలకు మించిన లావాదేవీలతోపాటు అనుమానస్పద బ్యాంకు లావాదేవీలను గుర్తించాలన్నారు. ఎల్.డి.ఎం.ను,ఏక్కువ మోతాదులో మధ్యం కొనుగోలు చేస్తున్న వారిపై నిఘా ఉంచాలని ఏక్సైజ్ సూపరింటెండెంట్‌ను,ట్విట్టర్,ఫెస్‌బుక్,బల్క్ మెసెజెస్‌లనుకూడ పరిశీలించాలన్నారు. దిన పత్రికల్లో ,ఏలక్ట్రానిక్ మీడియాలో వచ్చే అడ్వర్టయిజ్‌మెంట్లనుకూడ గుర్తించి, ఖర్చులను నమోదు చేయాలన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పకడ్బందిగా విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి,సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏండలు తీవ్రంగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో చల్లటి తాగునీరు, షామియాన,కుర్చీలు,షెడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం రెండు టాయిలెట్స్ ఉండాలని,టాయిలెట్స్‌లో నీరుకూడ ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌కమ్ టాక్స్ నోడల్ అధికారి సూరజ్,ఐ.ఆర్.ఎస్.,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,డి.ఆర్.ఓ.వెంకటాచారి,నోడల్ అధికారులు,ఏ.ఆర్.ఓ.లు,పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటు వేసే బాధ్యతను మరిచిపోవద్దు

## రాష్ట్ర ఎన్నికల సిఇఓ వికాస్ రాజ్

## ఓటు మన బాధ్యత



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మే 13న జరిగే ఓటింగ్ రోజున తమ ఓటు వేసే బాధ్యత ను మరచిపోవద్దని రాష్ట్ర ఎన్నికల సిఇఓ వికాస్ రాజ్ అన్నారు.శనివారం ఉదయం ఎస్ ఆర్ నగర్ లో సిఇఓ ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్, పోలింగ్ తేదీతో పాటు ఓటరు గా గర్వ పడుతున్నాను అనే స్టిక్కర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వికాస్ రాజ్ కు అందజేశారు.ఈ సందర్భంగా సిఇఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ... ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని అన్నారు. ప్రజాస్వామ్య మనుగడ దేశ భవిష్యత్తుకు ఓటు ఒక ఆయుధం లాంటిదని పార్లమెంట్ ఎన్నికలు మే 13 న ఓటింగ్ ను ప్రజాస్వామ్య పండుగ భావించాలని అన్నారు. ఎపిక్ కార్డు ఉంటే సరిపోదని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో సరి చూసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఇంటింటికీ ఓటర్ స్లీప్, స్టిక్కర్ పంపిణీ వివరాలను సిఇఓ కు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓ లు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లీప్ లు స్టిక్కర్ పంపిణీ చేస్తున్నారని, గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ సారి ఎక్కువ శాతం స్లిప్ ల పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ సిఈఓ కు వివరించారు. అంతకు ముందు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ డిజిపి రవి గుప్త ఇంటికి వెళ్లి ఓటర్ స్లిప్, స్టిక్కర్ ను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... రాష్ట్రంలో మే 13వ తేదీన ఓటింగ్ కు ఏర్పాటుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కొనుటకు ముందుకు రావాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకుని ఎన్నుకొనే అవకాశం ఉంటుందని డిజిపి పేర్కొన్నారు.కమిషనర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బి హేమంత్ సహదేవ్ రావు, జూబ్లిహిల్స్, బేగంపేట డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల వునాదులపై నువ్వు సీఎం అయితే....

# కమిట్‌మెంట్‌తో ప్రజలకు సేవ చేసి మంత్రి అయిన లీడర్ హరీష్ రావు

### వారంటీ లేని ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీయాలి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరూరా తిరిగి వారంటీ లేని ఆరు గ్యారెంటీలు అమలుపై చేస్తున్నది దొంగ ప్రచారమని, వంద రోజులు కాదు కదా, వెయ్యి రోజులైనా అమలు అయ్యేది లేదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీసి తరిమికొట్టాలని పిలువునిచ్చారు. శనివారం నగరంలోని తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఎమ్మెల్యే కేపీ.వివేకానంద తమదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వుష్కలంగా వనరులున్నా వినియోగించుకోలేని స్థితిలో పరిపాలనలో గోరంగా విఫలమైన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ను నమ్మడం లేదు కనుకనే దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తమ వైపు తిప్పుకోవాలని చూస్తున్నారని అన్నారు. మీకు సాధ్యం కానీ హామీలను ప్రజలకు ఎవరిమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తాం అని ఎవరు చెప్పిరు.... మీరు కాదా...?విపక్ష పార్టీగా ప్రజల తరవున మేము మీకు హామీలను గుర్తుకు చేస్తే తిరిగి మా పైనే ఎదురుదాడి దిగుతున్నారా...? విపక్ష పార్టీగా ప్రజా సమస్యలను ప్రశ్నించాల్సిన బాధ్యత మా మీద ఉందని, వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత మీ మీద ఉందన్నారు. అది సాధ్యం కానప్పుడు ప్రజల్లో మీరు విశ్వాసం కోల్పోయినట్టే... ప్రజల్లో విశ్వాసం కోల్పోయారు కనుక వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల్లో నేను కొడంగల్ లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పింది మీరు కాదా...? చెప్పిన ఏ ఒక్క మాట మీద అయినా మీరు నిలబడ్డారా..? మీ రాజకీయ జీవితాన్ని చూస్తే మొదటి రోజు నుంచి అబద్దాలపైనే, అబద్దాలతోనే జీవనం కొనసాగిస్తూ అబద్దాలనే వునాదులుగా వేసుకొని ఎదుగుతున్నారని తెలిపారు. కానీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఎన్నిసార్లైనా రాజీనామా చేసే కమిట్మెంట్ ఉన్న లీడర్ మా హరీష్ రావు అని, అలాంటి నాయకుడి నుండి ఆర్థిక వ్యవహారాలు, నీటిపారుదల శాఖలపై వారి అనుభవాన్ని తెలుసుకోవాల్సింది పోయి వారినే అపహాస్యం చేసే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని స్థితిలో ఉన్న మీరు పాలనాపరంగా పూర్తిగా వైఫల్యం చెందారని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజల ఆకాంక్షలను, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ప్రభుత్వ మెడలు మంచి పని చేయించేందుకు మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బంపర్ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## గోషామహల్ డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్.హైదరాబాద్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః గోషామహల్ నియోజకవర్గంలోని గోషామహల్ డివిజన్‌లోని పలు బస్తీల్లో శనివారం ఉదయం బి.ఆర్.ఎస్. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బస్తీ,కాలనీవాసులనుకల్సి బి.ఆర్.ఎస్. పాలనలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి, ఏన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని ఆయన విమర్శించారు. వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి,తనను గెలిపిస్తే, హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. బి.జె.పి.,కాంగ్రెస్ పార్టీలకు ఓటువేస్తే, అవి మురికిపోతాయని,వాటివల్ల ప్రజలకు ఓరిగింది ఏమి ఉండదని,కారు గుర్తుకు ఓటువేస్తే, అభివృద్ధికి బంగారు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంంలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులనుచూసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ పాదయాత్రలో గోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు,నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించిన బి.ఆర్.ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః బి.ఆర్.ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ శనివారం నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌తోకల్సి నాంపల్లి నియోజకవర్గంలోని ధోభి ఘాట్,మాసబ్‌ట్యాంక్‌లోని చాచా నెహ్రూ పార్కు తదితర బస్తీల్లో పాదయాత్రచేసి, నేరుగా ఓటర్లనుకల్సి వారి సాధక బాధలను అడిగితెలుసుకున్నారు. అనంతరం టి. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ అధినేత కె.సి.ఆర్. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్ల అత్యధికంగా అభివృద్ధి పనులు చేపట్టడంలో తెలంగాణ రాష్ట్రమే ఎంతో ముందు ఒదని ఆయన గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధి పనులు,పథకా లనుచూసి కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,ఓడిపోయిన కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, కో–ఆర్డినేటర్లు, మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు మద్దతుగా మనోజ్ కుమార్ యాదవ్ దేశవ్యాప్త బైక్ యాత్రకు ఘన స్వాగతం పలికిన ఆప్ నేతలు



- అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై దాడి
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నిరూపించలేని తప్పుడు కేసులతో సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేసి జైలుకు పంపడం ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై మోదీ ప్రభుత్వం దాడులు చేయడమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ ను తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ తో బెంగళూరు కు చెందిన ఆప్ కార్యకర్త మనోజ్ కుమార్ యాదవ్ చేపట్టిన దేశవ్యాప్త బైక్ యాత్ర శనివారం హైదరాబాద్ చేరుకుంది. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం వద్ద డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులు మనోజ్ కుమార్ యాదవ్ కు ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ... అరవింద్ కేజ్రీవాల్ విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ బెంగళూరు కు చెందిన ఆప్ కార్యకర్త, స్విగ్గి డెలివరీ బాయ్ మనోజ్ కుమార్ యాదవ్ అన్ని రాష్ట్రాలు తిరుగుతూ దేశవ్యాప్త బైక్ యాత్రను చేపట్టడం, అందులో భాగంగా ప్రజాస్వామ్య రక్షణకై 'ఇండియా' కూటమిని గెలిపించాలని ప్రజలను కోరడం అభినందనీయం అని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో అడ్డగోలుగా గెలవడానికి ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలలో భాగమే అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అని ఆయనను బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగపరచి ఎలెక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీ బలవంతపు వసూళ్లకు పాల్పడి ఎన్నికలు తారుమారు చేయడానికి ప్రయత్నిస్తుందని, 'ఇండియా కూటమి' బీజేపీ కుటిల ప్రయత్నాలను అడ్డుకుంటుందని చెప్పారు. దేశంలో నిష్పక్షపాత లోక్‌సభ ఎన్నికలు జరిగితే మోడీ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయం అని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాద రక్షణకై పోరాడుతున్న 'ఇండియా కూటమి' ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ అధికార ప్రతినిధులు జావేద్ షరీఫ్, విజయ్ మల్లంగి, దివ్యంగ కమిటి కన్వీనర్ దర్శనం రమేశ్, సోషల్ మీడియా ఇంచార్జీ సోహేల్, కన్వీనర్ అహసాన్, నేతలు శివాజీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ పోటీలలో గెలుపొందిన వారికి రూ.50 వేల బహుమానం

**- మే 1న నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో ప్రారంభం**

**- జాగో ఇండియా జాగో ఫౌండేషన్ ట్రస్ట్ ట్రస్టీ జావీద్ శరీఫ్ వెల్లడి**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆరోగ్యమే మహా భాగ్యం 'హెల్త్ ఇండియా – వెల్త్ ఇండియా' అనే నినాదంతో, ప్రజల్లో వ్యాయామం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో, జాగో ఇండియా జాగో ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 30 వరకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లో 'మార్నింగ్ వాక్' పోటీల కార్యక్రమం చేపట్టనున్నట్లు ట్రస్ట్ ట్రస్టీ జావీద్ శరీఫ్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సం. ల నుంచి 50 ఏళ్ల వయసు గల నగరవాసులు ఉదయం 5 నుంచి 7 వరకు మార్నింగ్ వాక్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. కనీసం 28 రోజులు మార్నింగ్ వాక్ లో పాల్గొన్న వారి పేర్లు డ్రలో వేసి మే 30 న ఒకరిని విజేతగా ప్రకటిస్తామన్నారు. విజేతకు ట్రస్ట్ తరవున రూ.50 వేల చెక్కును అందజేస్తామని తెలిపారు. నేటి యువత వ్యాయామానికి దూరమై చిన్న వయసులోనే బీపీ, షుగర్, గుండెపోటు, తదితర వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను ఉ. 7 నుంచి మ.3 గం.లకు కుదిస్తే ప్రజలు ఉదయం త్వరగా లేచే అవకాశం ఉంటుందని అన్నారు. యునైటెడ్ స్టేట్స్ లో ఇదే మాదిరిగా పని గంటలు అమలులో ఉన్నాయని అన్నారు. ఉదయం అనేది ఎంతో ప్రశాంతమైన సమయం అన్నారు. ఉ. 5 గంటలకు నిద్రలేవడం వల్ల, మార్నింగ్ వాక్ వ్యాయామం చేయడానికి కావాల్సిన సమయం దొరుకుతుందని, ఆరోగ్యవంతమైన ప్రజలు దేశాభివృద్ధికి తోడ్పడి సంపద సృష్టించడంలో భాగస్వాములైతారని, ప్రపంచ దేశాలు భారతీయుల నుండి ఇలాంటి క్రమశిక్షణను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. కావున హైదరాబాద్ నగర ప్రజలు మే 1న పబ్లిక్ గార్డెన్స్ లో మార్నింగ్ వాక్ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలనీ జావీద్ షరీఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సయీద్, అక్బర్, సర్దార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మొగులమ్మ బస్తి నాయకుడు జాన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తి కి చెందిన సీనియర్ నాయకుడు జాన్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా తిరిగి స్వంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు హామీలు ,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు అని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. మభ్య పెట్టి ప్రలోబాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితోలో కాంగ్రెస్ పార్టీ దిగజారింది అన్నారు.నిఖార్సయిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు పార్టీ ని వదిలి వెళ్లరు అని, బీఆర్ఎస్ పార్టీ సముద్రంలాంటిది అని అన్నారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని తెలియచేసారు. పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని అన్నారు . యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,జంగయ్య యాదవ్ , కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్ ,మోహన్ రావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అండగా బిఆర్ఎస్ పార్టీ : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ వ్రింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలువు మేరకు భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లిశెట్టి శేఖర్ ఆధ్వర్యంలో, స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పార్టీ తరవున హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం ఉద్యమ పార్టీగా పురుడుపోసుకున్న బీఆర్ఎస్..తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని పునఃప్రతిష్టించిందని చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ యాదవ్, కుమార స్వామి, ఉపేందర్, మల్లేష్, రాం రెడ్డి, నాగరాజు, ప్రవీణ్, వెంకటేష్, ధనుంజయ, నిఖిల్, శివ, సాయి కిషోర్, అరుణ్, విష్ణు, నరేష్, రఘు, గోపాల్, మహిళలు విమల, స్వప్న, శృఎతి, పర్వీన్ సుల్తానా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మత రిజర్వేషన్లతో ఓసిబిలకు ముప్పు : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న మత రిజర్వేషన్లతో ఓబిసి వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి. శనివారం ఆయన చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్లో కంచర్ల ప్రకాష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజెపి ఓబీసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో మత రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కేటాయించిందని చెప్పారు. అయితే ఈ రిజర్వేషన్ల వల్ల అక్కడి ఓబీసీల కోటా తగ్గిపోయిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని ఆయన చెప్పారు. రానున్న ఎలక్షన్లలో మతాల పేరిట ఓట్లు అడిగేందుకు వస్తుందా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం మైనార్టీల ఓట్లను అడ్డం పెట్టుకొని గెలిచేందుకు కృషి చేస్తున్నారని ఆయన ఆటలకు కార్యకర్తలే చెప్పి పెట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.
ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారి, విఠల్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# దేశం కోసం మోదీ - మోదీ కోసం మనం

**- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలువు కోసం చంపాపేట్ డివిజన్ మారుతి నగర్ కాలనీలో కార్పొరేటర్ వంగ మధుసుదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ప్రధాని మోడీ ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ బిజెపిని గెలిపించాలని కోరుతున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరోమారు నరేంద్ర మోదీ ని ప్రధానిగా చూడాలని, బీజేపీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని , ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారిటీ తో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, మారుతి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు జె.జనార్ధన్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, ఎం.రమేష్ కుమార్, నవీన్ కుమార్, రవీందర్ రావు, ఈశ్వరయ్య గౌడ్ టి.రమేష్, రాజేందర్, వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తా

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీ వాసులతో సమావేశమై కాలనీ సమస్యల మీద పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కమలమ్మ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్ సీసీ రోడ్లు పెండింగులో ఉన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విద్యుత్ కు సంబంధించిన సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో పెండింగ్ ఉన్న డ్రైనేజీ సీసీ రోడ్లను అతిత్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాండుగౌడ్, వాసుదేవరావు, గణేష్, జాన్, వెంకటేష్, విక్రమ్, రాజు మరియు కమలమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఐ.ఎస్.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ -ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి సుమారు రెండు లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,ఇన్‌స్పెక్టర్ డి. వెంట్‌రెడ్డి,ఎస్.ఐ.లు కవిఉద్దీన్,పి. సాయిరామ్,పి.సి.లు శ్రీకాంత్,అభిషేక్,ఆర్.విజయ్ రాజ్ యాదవ్ ,గులాం చంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సీనియర్ జర్నలిస్టుల సమావేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ జర్నలిస్టులందరినీ కు తాటిపైకి తీసుకువచ్చేందుకు చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్టు మేడం మధుసూదన్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోనీ సీనియర్ జర్నలిస్టు శ్రీశైలం వారి కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ బీసీ సీనియర్ జర్నలిస్టుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో మేడం మధు సిల్వేరి శ్రీశైలం, నాగ పరిమళ, ఉప్పు సత్యనారాయణ, తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం మే 4వ తేదీన జరగబోయే బీసీ జర్నలిస్టుల ముఖ్య సమావేశ కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, సమావేశాన్ని ఎక్కడ నిర్వహించాలనే అంశంపై చర్చి జరిపారు. ఈ సమావేశానికి ఎంతోమంది హాజరు అవుతారని విషయంపై చర్చించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### -చేవెళ్లలో గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం -బండారు ఆగిరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) ఃకాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా మండలం చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ ప్రచారం చేపట్టి చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను పరిస్కరిస్తూ ఆపదలో ఉన్నవారికి నేను ఉన్నానని భరోసా ఇచ్చే ప్రజానేత రంజిత్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల అభివృద్ధి రంజిత్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రంజిత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మండల కార్యదర్శి గోపాల్‌యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మున్నూర్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## పాలీసెట్-2024 ప్రవేశ పరీక్షకు అనూహ్య స్పందన-ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్,నాన్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్,వె టర్నరీ, ఫిషరీస్ తదితర డిప్లొమా కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకోసం నిర్వహించే పాలీసెట్-2024ప్రవేశ పరీఓకు దరఖాస్తు చేసుకోడానికి ఈనెల 28వరకు గడువును పొడిగించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్,ప్రభుత్వ పాలిటెక్నిక్ మాసబ్‌ట్యాంక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రాజేశ్వరిదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన పదవ తరగతి పరీక్ష రాసిన,పాసైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో గడువు లోపల దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రూ.100/-ఆలస్యంగా రుసుముతో ఈనెల 30వ తేదివరకు,రూ.300/-ఆలస్య రుసుంతో మే,నెల 20వ తేదిన వరకు దరఖాస్తు చేసుకోడానికి తగిన అవకాశం కల్పించినట్లు ఆమె తెలిపారు. సత్వర ఉపాధికోసం,స్వయం ఉపాధికోసం,బి.టెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కోసం పాలిటెక్నిక్ విద్య,అత్యంత ఉపయోగమైనదని,పాలీసెట్-2024కు సంబంధించిన పూర్తి వివరాలకు తమ వెబ్ సైట్‌ను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేశ్వరిదేవి కోరారు.

## మొఘల్‌పురా డివిజన్‌లో ఓపెన్ టాప్ జీప్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃబి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత శనివారం మొఘల్‌పురా డివిజన్‌లోని శ్రీజగదాంబ దేవాలయంనుంచి ప్రారంభించి,అక్కడినుంచి పలు బస్తీల్లో ఓపెన్ టాప్ జీప్‌లో పర్యటించి, ఓటర్లకు అభివాదం చేస్తూ కమలం గుర్తుకే తమ విలువైన ఓటును వేసి,తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మజ్లీస్ పార్టీ ఆరాచకాలకు,నియంత పాలనకు అడ్డుకట్ట వేయాలంటే,వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకి ఓటువేసి,మజ్లీస్ పార్టీని ఓడించేందుకు నడుంబిగించాలని ఆమె పిలుపునిచ్చారు. పాత బస్తీ అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉందని,ఇక్కడ బస్తీల్లో నివసించే యువతకూడ ఉపాధి కరువైందని,అందుకు మజ్లీస్ పార్టీయే కారణమని ఆమె విమర్శించారు. ఈ పాదయాత్రలో గోషామహల్ నియోజకవర్గం పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశోక్ లీలాండ్ వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని అరెస్టు చేసిన సి.సి.ఎస్. పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర సి.సి.ఎస్. స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ పోలీసులు ఇటీవల సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 10లక్షల విలువైన ఆశోక్ లీలాంద్ వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని అరెస్టుచేసి,వాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపారు. నాందేడ్ ముఖేడ్ తాలూకా బెన్నం గ్రామానికి చెందిన హోన్‌మనే రాజు (23) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కు చేసిన ఆశోక్ లీలాండ్ వాహనాన్ని దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్నారు. వాహనం యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి,నిందితుని పట్టుకుని,వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సి.సి.ఎస్.-9 ఏ.సి.పి. జి. వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి, హెచ్.సి.లు మహ్మద్ జియా, శ్రీశైలం, పి.సి.లు విక్రమ్,రవి, ఇమ్రాన్,నరేష్‌బాబు, శ్రీనివాస్,ప్రవీణ్‌కుమార్, రఘు,మజ్హార్,ఫసీ,షాబాజ్‌లు పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లను సరఫరా చేస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహ్మద్ మాజీద్ అనే నిందితుడు గంజాయిని చాక్లెట్లలోకల్పి రహస్యంగా ప్యాకెట్లను అక్రమంగా తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, వలపన్ని నిందితుడిని పట్టుకుని విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,హెచ్ఎన్.ఈడబ్ల్యు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇన్‌స్పెక్టర్లు డి. వెంకట్‌రెడ్డి,కె.శ్రీనివాస్,జి.ఎస్. డేనియల్,జి. శేఖర్‌రెడ్డి,ఎస్.ఐ.లు ఎస్.కె.కవిఉద్దీన్,పి. సాయిరామ్,పి.సి.లు కె.నయన్,కె.దుర్గాప్రసాద్,బి. సుభ్‌కాంత్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## కీర్తనకు సత్కారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నల్లకుంట శ్రీ శృంగేరి శంకర్ మఠంశ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కీర్తన ( బెంగుళూరు) ఆనంద నర్తన గణపతి,జయదేవ్ అష్టపదులు,బృందావన నిలయే, రంజని నిరంజని,రుక్మిణి ప్రవేశ దరువు నృత్యాలను అద్భుతంగా నర్తించి ప్రశంసలు అందుకున్నారు.కీర్తన ఆధ్వర్యంలో ఆమె శిష్యురాళ్లు శాన్వి,తేజస్విని,వాన్య,ఖ్యాతిపార్వతి వల్లభ ,అష్టపదులను చక్కగా అభినయించి.పలు నృత్యాలను కన్నుల పండువగా ప్రదర్శించారు. శ్రీ శృంగేరి శంకర్ మఠం కార్యనిర్వహణా అధికారి కృష్ణారావు సౌజన్యంతో జరిగిన కార్యక్రమము లో ప్రముఖ పాత్రికేయులు గుండు వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా,.యువ కళ వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మి నారాయణ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా తరంగిణి మ్యూజిక్ ఎండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పద్మజా విశ్వాస్ పాల్గొని కళాకారులకు జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందచేశారు.సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే - కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉంటారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హోటల్ దస్ పల్ల లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగతంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలో అర్బన్ ప్రాంత ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, ఐటీ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.